ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 14.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యా , సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో భారత్-ఫ్రాన్స్ మధ్య సహకారం విస్తరించడం ప్రోత్సాహకరంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. జమ్మూ కాశ్మీర్‌లోని షాక్స్ గమ్ లోయకు సంబంధించి చైనా , పాకిస్తాన్ మధ్య 1963లో కుదిరిన ఒప్పందం చట్టవిరుద్ధమని సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు.

3. ఈరోజు దేశంలోని వివిధ ప్రాంతాలలో సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారు. (తెలుగు రాష్ట్రాల్లో భోగి పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు).

4. భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో వన్డే క్రికెట్ మ్యాచ్ ఈరోజు రాజ్‌కోట్ లోని నిరంజన్ షా స్టేడియంలో జరుగుతుంది.

**PM-BONNE**

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ దౌత్య సలహాదారు ఇమ్మాన్యుయేల్ బోన్ , నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బహుళ రంగాలలో సహకారం , బలమైన, విశ్వసనీయమైన భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తాను పునరుద్ఘాటించానని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. విద్య, సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో భారత్-ఫ్రాన్స్ సహకారం విస్తరించడం ప్రోత్సాహకరంగా ఉందని , ఇది భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణ సంవత్సరమని ప్రధానమంత్రి

అన్నారు. కీలకమైన ప్రాంతీయ , అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. త్వరలో భారత్ కు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ రాక కోసం తాను ఎదురుచూస్తున్నానని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**NSD**

**ARMY CHIEF - SHAKSGAM VALLEY**

జమ్మూ కాశ్మీర్‌లోని షాక్స్ గమ్ లోయకు సంబంధించి చైనా , పాకిస్తాన్ మధ్య 1963లో కుదిరిన ఒప్పందం చట్టవిరుద్ధమని సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. షాక్స్‌గమ్ లోయ భూభాగంపై భారత వైఖరిని ద్వివేది పునరుద్ఘాటించారు. ఈ లోయపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చేసిన వ్యాఖ్యపై విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయం చెప్పారు. షాక్స్ గమ్ లోయలో జరిగే ఎలాంటి కార్యకలాపాలను భారత్ ఆమోదించబోదని జనరల్ ద్వివేది చెప్పారు.

బైట్ ... జనరల్ ద్వివేది

**NSD**

**CSPOC-CONFERENCE**

28వ కామన్వెల్త్ స్పీకర్లు , ప్రిసైడింగ్ అధికారుల సదస్సు ( CSPOC) ఈరోజు నుంచి న్యూఢిల్లీలో ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 60కి పైగా కామన్వెల్త్ దేశాలు, పాక్షిక స్వయంప్రతిపత్తి గల పార్లమెంటుల స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొంటారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై అవగాహనను పెంపొందించడం , అలాగే పార్లమెంటరీ సంస్థలను అభివృద్ధి చేయడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యం. ఈ సదస్సుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షత వహిస్తున్నారు. ఈరోజు స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. 28వ CSPOC అధ్యక్షుడిగా, ఓం బిర్లా CSPOC స్టాండింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. రేపు , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చారిత్రాత్మక సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఈ సదస్సును ప్రారంభిస్తారు. కామన్వెల్త్, స్వయంప్రతిపత్తి గల పార్లమెంటుల స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారులతో ప్రధానమంత్రి అనధికారికంగా సంభాషిస్తారు.

**NSD**

## BIRLA-SOUTH AFRICAN DELEGATION

ఈరోజు నుంచి న్యూఢిల్లీలో జరిగే 28వ కామన్వెల్త్ స్పీకర్లు , ప్రిసైడింగ్ అధికారుల సమావేశం సందర్భంగా, దేశంలో ఉన్న దక్షిణాఫ్రికా , గ్రెనడా పార్లమెంటరీ ప్రతినిధులతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా , ప్రతినిధి బృందం లోక్‌సభ స్పీకర్‌తో కలిసి లోహ్రీ వేడుకలలో పాల్గొంది. భారతీయ పండుగలు , సాంస్కృతిక సంభాషణలు సోదరభావం, పరస్పర గౌరవం , మానవ విలువలను బలోపేతం చేస్తాయని ఓం బిర్లా పేర్కొన్నారు.

**NSD**

## EVE. JAISHANKAR-BRICS-2026 LOGO

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మార్గదర్శకత్వంలో భారత్ బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతోందని , మానవత్వానికి ప్రాధాన్యతనిస్తూ , ప్రజా కేంద్రీకృత విధానాన్ని అవలంబిస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం లోగో , ఇతివృత్తం, వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సందర్భంగా డా. జైశంకర్ మాట్లాడుతూ... "స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వ నిర్మాణం" అనే ఇతివృత్తం సామర్థ్యాలను బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం , అందరికీ ప్రయోజనం చేకూర్చే స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడం ప్రాముఖ్యతను ఉద్ఘాటిస్తుందని పేర్కొన్నారు.

బైట్ ... జైశంకర్

**NSD**

## MAKAR SANKRANTI

ఈరోజు దేశం లోని వివిధ ప్రాంతాలలో సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారు. ఈ వ్యవసాయ పండుగ శీతాకాల ముగింపును , అలాగే పగటి సమయం పెరుగుదలను సూచిస్తుంది. ఈ పండుగను దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వేర్వేరు పేర్లతో పిలుస్తారు.

దీనిని తమిళనాడులో పొంగల్, గుజరాత్‌లో ఉత్తరాయణ్, అస్సాంలో భోగాలి బిహు, పశ్చిమ బెంగాల్‌లో పౌష్ సంక్రాంతిగా జరుపుకుంటారు.

**NSD**

**VP-LOHRI**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మకర సంక్రాంతి , పొంగల్, లోహ్రీ, మాఘ బిహు, కనుమ, ఉత్తరాయణం, తుసు పర్బ , ఇతర వ్యవసాయ పండుగల సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలు రుతువుల మార్పును , సూర్యుని ఉత్తరాయణ ప్రయాణాన్ని, కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చే సందర్భాన్ని సూచిస్తాయని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. వ్యవసాయం , దేశానికి ప్రకృతితో ఉన్న శాశ్వత బంధాన్ని ఈ పండుగలు ప్రతిబింబిస్తాయని , మన గొప్ప వైవిధ్యానికి మూలమైన ఐక్యతను చాటిచెబుతాయని సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

**NSD**

**KERALA-SABARIMALA**

మకర సంక్రాంతి సందర్భంగా ఈరోజు కేరళలోని శబరిమల ఆలయంలో మకర విళక్కు ఉత్సవాన్ని జరుపుకుంటారు. భక్తులు ఈరోజు రాత్రి పొన్నంబలమేడు వద్ద మకరజ్యోతిని దర్శించుకుంటారు. ఈ వేడుకల్లో భాగంగా అయ్యప్ప స్వామిని తిరువాభరణాలతో ఊరేగించడంతో పాటు , పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తుల రద్దీ దృష్ట్యా సన్నిధానం, మకరజ్యోతిని వీక్షించే ప్రదేశాల వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రద్దీ సమయాల్లో భక్తుల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈరోజు వర్చువల్ క్యూ పద్ధతి ద్వారా కేవలం 30 వేల మంది భక్తులను మాత్రమే అనుమతిస్తామని అధికారులు తెలిపారు.

**NSD**

**RAJNATH-VETERANS DAY**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగే 10వ సాయుధ దళాల మాజీ సైనికుల దినోత్సవంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారు. భారత సైన్యానికి మొదటి కమాండర్-ఇన్-చీఫ్‌గా విధులు

నిర్వహించిన ఫీల్డ్ మార్షల్ కె.ఎం. కరియప్ప , OBE వారసత్వాన్ని, సేవలను గౌరవిస్తూ ప్రతి యేటా జనవరి 14న సాయుధ దళాల మాజీ సైనికుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన 1953లో ఇదే రోజున పదవీ విరమణ చేశారు. ఫీల్డ్ మార్షల్ కె.ఎం. కరియప్ప దేశ సైనిక చరిత్రలో ఒక ఉన్నతమైన వ్యక్తి. ఆయన సేవ , క్రమశిక్షణ, దేశభక్తికి సంబంధించిన శాశ్వత వారసత్వానికి పునాది వేశారు. దేశవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలలోని 34 రాజ్య సైనిక్ బోర్డులు, 434 జిల్లా సైనిక్ బోర్డులలో జరుపుకుంటారు.

**NSD**

**DHARMENDRA- NITSER**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ సాంకేతిక విద్యాసంస్థలు, శాస్త్రీయ విద్య, పరిశోధనా మండలి (NITSER) 13వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా NITలు, IIESTలలో విద్య , పరిశోధన ప్రమాణాలు , పాలన సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఆవిష్కరణ, వ్యవస్థాపకతను ప్రోత్సహించడంపై ప్రెసెంటేషన్లను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

బైట్ ... ధర్మేంద్ర ప్రదాన్

**NSD**

**CRICKET- ODI**

పురుషుల క్రికెట్‌లో , భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో వన్డే మ్యాచ్ ఈరోజు గుజరాత్ రాజ్‌కోట్ లోని నిరంజన్ షా స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాలకు ప్రారంభం కానుంది. ఆదివారం వడోదరలో జరిగిన మొదటి వన్డేలో ఆతిథ్య భారత జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, సిరీస్‌లో 1-0 తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లో మూడవది చివరి మ్యాచ్ ఈ నెల 18న ఇండోర్‌లో జరగనుంది.

**NSD**

**SANJIO EP-I 13-01-2026**

**PM-BONNE**

Diplomatic Advisor to French President Emmanuel Macron, Emmanuel Bonne today called on Prime Minister Narendra Modi in New Delhi. In asocial media post, Mr Modi said, he reaffirmed the strong and trusted India-France Strategic Partnership, marked by close cooperation across multiple domains. The Prime Minister said, it is encouraging to see the collaboration expanding into innovation, technology and education, especially as it marks the India-France Year of Innovation. Mr Modi and Mr Bonne also exchanged perspectives on key regional and global issues. Mr Modi said, he is looking forward to welcome French President Emmanuel Macron to India soon.

**<><>ANUPAM/2103**

**SHUKLA MP-I 14.01.2026**

**MAKAR SANKRANTI**

Festival of harvest, Makar Sankranti is being celebrated in different parts of the country today. Makar Sankranti signals the end of winter and the beginning of longer days. The festival is known with different names in different parts of the country. It is celebrated as Pongal in Tamil Nadu, Uttarayan in Gujarat, Bhogali Bihu in Assam and Poush Sangkranti in West Bengal.

**NET/0510**

**SANJIO EP-I 13-01-2026**

**VP-LOHRI**

Vice-President C P Radhakrishnan today extended his greetings to the citizens on the occasions of Makar Sankranti, Pongal, Lohri, Magh Bihu, Kanuma, Uttarayan, Tusu Parab and other harvest festivals. The Vice President said that these festivals herald the change of seasons, the Sun’s northward journey, and the harvest of crops nurtured through months of dedication and hard work. He said that the festivals reflect country's enduring civilisational bond with agriculture and nature, and highlight the unity that underpins our rich diversity.

The Vice President highlighted that nation has undertaken far-reaching initiatives to strengthen agriculture and improve the lives of farmers. Mr Radhakrishna said that these efforts reaffirm the nation’s commitment to placing farmers at the centre of development and

recognising agriculture as a cornerstone of India’s economic and social progress.

**<<<>>> AKSHIT/2053**

**SHUKLA MP-I 14.01.2026**

**KERALA-SABARIMALA**

In Kerala, the hill shrine of Sabarimala will celebrate Makara Vilakku festival today, coinciding with Makara Sankrama night, when devotees will witness the appearance of the Makarajyothi at Ponnambalamedu. Rituals including the procession with Thiruvabharanam, the sacred ornaments of Lord Ayyappa, will be held as part of the celebrations. Thousands of pilgrims have already reached the area and are camping at various locations. Security has been tightened at the sannidhanam and Makarajyothi view points, with restrictions imposed on pilgrim movement during peak hours. Only 30,000 pilgrims will be allowed through virtual queue today.

**CB/Smithy M**

**Palluruthy/Thiruvananthapruam/MAIL/0524**

**SANJIO EP-I 13-01-2026**

**RAJNATH-VETERANS DAY**

Defence Minister Rajnath Singh will attend the 10th Armed Forces Veterans’ Day in New Delhi tomorrow.

Armed Forces Veterans’ Day is commemorated on the 14th of January every year to honour the legacy and service of Field Marshal KM Cariappa, OBE, the first Commander-in-Chief of the Indian Army, who retired on this day in 1953. Field Marshal KM Cariappa is a towering figure in India's military history who laid the foundation for an enduring legacy of service, discipline, and patriotism. The day will be commemorated across the country at 34 Rajya Sainik Boards in States and Union Territories and various locations pan-India by 434 Zila Sainik Boards.

**<><>ANUPAM/RISHU/2105HRS**

**SHUKLA MP-I 14.01.2026**

**DHARMENDRA- NITSER**

Education Minister Dharmendra Pradhan chaired the 13th Meeting of the Council of National Institutes of Technology, Science Education and Research (NITSER) in New Delhi yesterday. During the meeting, Mr Pradhan reviewed presentations on elevating academic and research standards, enhancing governance efficiency and further boosting innovation and entrepreneurship at National Institutes of Technology (NITs) and Indian Institutes of Engineering Science and Technology (IIESTs).

The Minister stressed that the curricula provided in these institutes must be aligned to national priorities and should be industry-centric. He also suggested the institutes create an industry-led curriculum committee for developing curriculum based on emerging job roles and 21st century requirements. He further said that NITs and IIESTs are poised to serve as vibrant hubs of applied education, research, innovation and future-ready workforce development. The Minister stated that the country's premier technological institutions must also come under an accreditation framework.

**[BYTE- DHARMENDRA PRADHAN IN GNR MAIL]**

During the meeting, the council focused on reforms of institutes, specialized PG/M.Tech programmes, building robust innovation ecosystems and encouraging the use of Bharatiya Bhashas while adopting artificial intelligence for multilingual learning.

**CB/ANUPAM/ARZOO/NITIKA/0423**

**SANJIO EP-I 13.01.2026**

**EVE. JAISHANKAR-BRICS-2026 LOGO**

External Affairs Minister Dr S Jaishankar has said that India approaches its BRICS Chairship with a 'humanity first' and a 'people-centric' approach, inspired by the guidance of Prime Minister Narendra Modi. He said, India's Chairship theme - "Building for Resilience, Innovation, Cooperation and Sustainability"- reflects its belief that cooperation among BRICS members can help address shared challenges in a balanced and in an inclusive manner. Speaking at the launch of logo, theme and website for the BRICS Summit, Mr. Jaishankar said, the theme underscores the importance of strengthening capacities, promoting innovation, and

ensuring sustainable development for the benefit of all.

**(BYTE- DR S JAISHANKAR)**

He said, over the years, BRICS has expanded its agenda and membership, responding to changing global realities while remaining focused on people centric development, fostering dialogue, and promoting practical cooperation. The External Affairs Minister said, the current global environment presents complex and interlinked challenges. He said, Geopolitical uncertainties, complicated economic landscapes, climate-related risks, technological changes, and persistent development gaps continue to affect countries across regions. Dr Jaishankar said, in this context, BRICS remains an important forum that encourages dialogue and cooperation, and practical responses, taking into account national priorities and different stages of development.

**<><><>ANUPAM/BHUPENDRA/SAKLEN/2016**

**ARMY CHIEF - SHAKSGAM VALLEY**

Army Chief General Upendra Dwivedi asserted that the 1963 agreement between China and Pakistan regarding the Shaksgam valley in Jammu and Kashmir is illegal. Reiterating New Delhi's stance on the Valley, the Army Chief said, India does not approve of any activities in the Shaksgam Valley. General Dwivedi said this while replying to a media query on Chinese Foreign Ministry's Spokesperson comment on Shaksgam Valley. The Army Chief was addressing a press conference in New Delhi yesterday.

**[S/B-UPENDRA DWIVEDI SHAKSGAM-25 SECS]**

The Army Chief said, the situation along the Line of Actual Control (LAC) with China has been stable, but it needs constant vigil.

**SHUKLA MP-II 14.01.2026**

**CRICKET- ODI**

In Men's Cricket, second ODI of three-match series between India and New Zealand will be played at Niranjan Shah Stadium in Rajkot today. The match is scheduled to begin at 1.30 pm. Indian team is leading the series 1-nil as the hosts had won the first ODI by four wickets at Vadodara

on Sunday. The third and final match of the series will be played in Indore on Sunday.

**CB/PARAS/NET/0449**